15 నుంచి క్లాట్‌కు దరఖాస్తులు

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ) : జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) – 25 నోటిఫికేషన్ విడుదలైంది. 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. అక్టోబర్ 15 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించగా, క్లాట్ పరీక్షను ఆఫ్‌లైన్‌లో డిసెంబర్ 1న నిర్వహిస్తారు. ఈ ఏడాది క్లాట్ పరీక్షను జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం బెంగళూరు నిర్వహిస్తుంది. వివరాలకు www.consartiumofnlus. ac. in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

'బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేయండి'

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): బదిలీ అయిన టీచర్లను రిలీవ్‌చేయాలని తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్ కోరారు. రిలీవ్ తర్వాత ఖాళీలుంటే విద్యావలంటీర్లతో భర్తీచేయాలని సూచించారు. 25,036 మంది ఎస్జీటీలు బదిలీ కాగా, 40శాతం వరకు టీచర్లను రిలీవ్‌చేయలేదని, వారంతా మనోవేదనకు గురవుతున్నారని వాపోయారు.

పిడుగుల వల్ల బీహార్‌లో 10 మంది మృతి

పాట్నా : బీహార్ ప్రజలను పిడుగులు భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కురుస్తున్న వర్షాలు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. రెండు వారాల క్రితం పిడుగుల బారినపడి 40 మంది మరణించగా, శని, ఆదివారాల్లో వేర్వేరు చోట్ల పడిన పిడుగుల వల్ల 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కార్యాలయం ఈ వివరాలను వెల్లడించింది.

మిస్ సుప్రనేషనల్ విజేతగా హైఫా జప్రో

వార్సా, జూలై 7: మిస్ సుప్రనేషనల్–2024 పోటీల్లో విజేతగా ఇండోనేషియా భామ హరస్తా హైఫా జప్రో నిలిచింది. శనివారం పోలండ్‌లో జరిగిన 15వ ఎడిషన్ తుది పోటీల్లో గెలిచి, అందాల కిరీటాన్ని తన సొంతం చేసుకొన్నది. మొత్తం 68 దేశాలకు చెందిన అందాల భామలు ఈ మిస్ సుప్రనేషనల్ పోటీల్లో పాల్గొనగా, భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన సోనల్ కుక్రేజా టాప్–12లో నిలిచారు. అందాల కిరీటాన్ని దక్కించుకొన్న హైఫా జప్రో ఆంత్రపెన్యూర్, మోడల్‌గా పని చేస్తున్నారు.

భారత్‌కు శ్రీలంక షాక్!

నిఘా నౌకలపై నిషేధం ఎత్తివేత

టోక్యో : కష్టకాలంలో ఆదుకున్న భారత దేశాన్ని శ్రీలంక పట్టించుకోవడం లేదు. శ్రీలంక జలాల నుంచి చైనా పరిశోధక నౌకలు తమపై నిఘా పెట్టే అవకాశం ఉందన్న భారత్ ఆందోళనను శ్రీలంక పెడచెవిన పెట్టింది. జపాన్‌లో పర్యటిస్తున్న శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రి అలీ సబ్రీ ఆ దేశ మీడియాతో మాట్లాడుతూ, విదేశీ పరిశోధక నౌకలపై తమ దేశం విధించిన మారటోరియం వచ్చే జనవరి వరకు మాత్రమే అమలవుతుందన్నారు. ఆ తర్వాత దానిని కొనసాగించబోమని చెప్పారు. కేవలం చైనా నౌకలను మాత్రమే అడ్డుకోలేమన్నారు.

ప్రాచీన సౌదీలో అద్భుత కట్టడాలు!

దుబాయ్: సౌదీ అరేబియాలో 6,500 నుంచి 8 వేల ఏండ్ల క్రితం అద్భుతమైన కట్టడాలు ఉండేవని ఆస్ట్రేలియన్ పరిశోధకులు చెప్తున్నారు. 'లెవంట్' జర్నల్ నివేదిక ప్రకారం.. ఈ కట్టడాలను స్టాండింగ్ స్టోన్ సర్కిల్స్ అంటారు. అప్పట్లో అక్కడి ప్రజలు తినే ఆహారం, వాడిన పరికరాలు, ధరించిన ఆభరణాల గురించి ఆధారాలు లభించాయి. అగ్నిపర్వత ప్రాంతంలోని హ్రర్ట్ 'ఉవేరిడ్'లో ఉన్న కొన్ని కట్టడాలను విశ్లేషించినపుడు ఈ వివరాలు తెలిశాయి. ఈ కట్టడాల్లో 1,000 సంవత్సరాలకు పైగా నివసించిన ప్రజల అవశేషాలను గుర్తించారు.

గురుకులాల్లో ప్రమోషన్ల రచ్చ

మొదటిపేజీ తరువాయి...

జాబితాను రూపొందించాలని డిమాండ్ చేస్తున్నాయి.

సబార్డినేట్ రూల్స్‌కు విరుద్ధంగా సీనియార్టీ..?

2016లో రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను ప్రారంభించింది. అందులో బాలికల గురుకులాలు ఎక్కువగా, బాలుర గురుకులాలు తక్కువగా ఉన్నాయి. బాలుర, బాలికల గురుకుల సొసైటీల్లో సిబ్బంది నియామక మార్గదర్శకాలపై జీవో 1274 విడుదల చేసింది. దాని ప్రకారం బాలికల గురుకులాల్లో పూర్తిగా మహిళా ఉద్యోగులే ఉండాలని, బాలుర గురుకులాల్లో ఎవరైనా ఉండవచ్చని వెల్లడించింది. అదే జీవోలో జనరల్ స్కూల్స్‌కు సంబంధించి నియామకానికి, గర్ల్స్‌కు సంబంధించి నియామకానికి వేర్వేరుగా రోస్టర్ పాయింట్లను రూపొందించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని గత ప్రభుత్వం స్పష్టంగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. దాని ప్రకారమే 2018లో టీఎస్పీఎస్సీ, 2019లో ట్రిబ్ కొన్ని వేల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లను 5గురుకుల సొసైటీలకు ఒకే నియామకం ద్వారా ఎంపిక చేశాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు చేయాలని ఉద్దేశంతోనే వేర్వేరుగా రోస్టర్ తయారు చేశారు. కానీ సొసైటీలు మాత్రం సీనియార్టీ ఫిక్సేషన్‌కు జీవో 1274ను అనుసరిస్తుండడంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. 1274 జీవో రిక్రూట్‌మెంట్‌కు మాత్రమేనని, సీనియార్టీ ఫిక్సేషన్‌కు పూర్తిగా స్టేట్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ 1996 ప్రకారమే ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. కానీ సొసైటీలు బాలికల స్కూల్లో నియామకమైన వారికి బాలికల స్కూల్‌లోనే, జనరల్ స్కూల్స్‌లో నియామకమైన వారికి జనరల్ స్కూల్స్‌లోనే ప్రమోషన్స్ కల్పిస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. దీనివల్ల మెరిట్‌లో ముందున్న మహిళా ఉపాధ్యాయులు, లెక్చరర్లు పూర్తిగా నష్టపోయే దుస్థితి ఏర్పడిందని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వాపోతున్నాయి. అన్ని ప్రభుత్వశాఖల్లో ఒకే సీనియార్టీ జాబితాను తయారుచేస్తారని, ఎక్కడా 2 సీనియార్టీ లిస్టులు లేవని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు అనేక తీర్పుల్లో స్పష్టంగా పేర్కొన్నాయని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉదహరిస్తున్నాయి. సొసైటీ అధికారులకు ఈ అంశంపై ఎన్నిసార్లు విన్నవించుకున్నా స్పష్టతనివ్వడం లేదని గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయులు మండిపడుతున్నారు.

317 బదిలీలు చేపట్టకుండానే..

317 జీవో వల్ల డిస్‌లోకేటైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేసిన తర్వాతనే సాధారణ బదిలీలను చేపడతామని ఎస్సీ గురుకుల సొసైటీ వెల్లడించింది. కానీ ప్రస్తుతం 317 బదిలీలు చేపట్టకుండానే సాధారణ బదిలీలు ఎలా చేస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం బదిలీకి కనీసం 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి ఉండాలని, కానీ గురుకులాల్లో మాత్రం 8సంవత్సరాల సర్వీస్‌ను పూర్తిచేయాలనే నిబంధనను పెట్టారని నిప్పులు చెరుగుతున్నారు. 2018లో రిక్రూటైన టీచర్స్ ఇప్పటివరకు ఆరేండ్ల సీనియార్టీని కలిగి ఉన్నారని, వాళ్లు ఇప్పుడు అవకాశం కోల్పోతే ఒకటే స్కూల్లో 12 నుంచి13 సంవత్సరాల పని చేయాల్సి వస్తుందని గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సొసైటీలు వెంటనే తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని, లేదంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని గురుకుల ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

కామన్ సీనియార్టీ ప్రకారమే ప్రమోషన్లు ఇవ్వాలి: టిగారియా

స్టేట్ సబార్డినేట్ రూల్స్ 1996 ప్రకారం కామన్ సీనియార్టీ లిస్టు తయారుచేసి మెరిట్ ఉన్నవారికి ప్రమోషన్స్ కల్పించాలని గురుకుల జేఏసీ డిమాండ్ చేసింది. జేఏసీ అధ్యక్షుడు మామిడి నారాయణ, జనరల్ సెక్రటరీ డాక్టర్ మధుసూదన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో 1274 రిక్రూట్‌మెంట్ వరకు మాత్రమేనని, సీనియార్టీ ఫిక్సేషన్‌కు పూర్తిగా మెరిట్‌నే పరిగణలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని సొసైటీలకు ఒకే సర్వీస్ రూల్స్ ఉండేలా ప్రభుత్వం చొరవ చూపించాలని, ప్రమోషన్లలో కామన్ పాలసీ అమలు చేయాలని, మెరిట్‌ను సీనియార్టీని కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన దుండిగల్ యాదగిరి, కమిటీ సభ్యులు

'సమగ్రశిక్ష' రాష్ట్ర అధ్యక్షుడిగా యాదగిరి

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా దుండిగల్ యాదగిరి ఎన్నికయ్యారు. ఆదివారం నాంపల్లిలోని టీఎస్జీవో భవన్‌లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అనిల్‌చారి, ప్రధాన కార్యదర్శిగా ఝాన్సీసౌజన్య, అసోసియేట్ అధ్యక్షులుగా మల్లేశ్, సురేందర్, సహదేవ్, క్రాంతికుమార్, సుమన్, ఉపాధ్యక్షులుగా ఫాతిమా, ఖాదర్, రాజేందర్, డీ దిలీప్, కనుకుల రమేశ్, జానకీరాం, సూర్యకిరణ్, సంధ్యారాణి, చందు, సమ్మయ్య, అశోక్, మహిళా అధ్యక్షురాలిగా మంజుల, ముఖ్య సలహాదారులుగా శ్రీధర్‌రెడ్డి, పాష, లీగల్ అడ్వైజర్‌గా వెంకటేశ్, క్రాంతి, అధికార ప్రతినిధిగా రవీందర్‌మాధవ్, ప్రచార కార్యదర్శిగా దుర్గం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా మోహన్, కంచర్ల మహేందర్, యాదగిరి, కిరణ్‌కుమార్, చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు.

'ఇంజినీరింగ్'లో 98,296 సీట్లు

- కన్వీనర్ కోటాలో 70,307, మేనేజ్‌మెంట్‌లో 27,989 సీట్లు
- బీటెక్‌లో సీఎస్ఈ కోర్సు హవా
- కన్వీనర్ కోటాలో 41,968సీట్లు ఈ కోర్సువే
- 13తో ముగియనున్న 'ఎప్‌సెట్' వెరిఫికేషన్
- 19లోపు మొదటి విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా 173 ఇంజినీరింగ్ కాలేజీల్లో 98,296 సీట్లున్నట్టు అధికారులు తెలిపారు. కన్వీనర్ కోటాలో 70,307 సీట్లుండగా, మేనేజ్‌మెంట్ కోటాలో 27,989 సీట్లున్నాయని పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం భర్తీచేసే ఇంజినీరింగ్ సీట్లను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆదివారం మీడియాకు విడుదల చేశారు. ఈ ఏడాది బీటెక్ సీట్లల్లో సగానికి పైగా సీట్లు సీఎస్ఈ, సీఎస్ఈ అనుబంధ బ్రాంచీల్లోనే ఉండటం గమనార్హం. కన్వీనర్ కోటాలోని మొత్తం సీట్లల్లో 41,968(59. 69%) సీఎస్ఈ, సీఎస్ఈ అనుబంధ బ్రాంచీల్లోనే ఉన్నాయి. సీఎస్ఈ కోర్సుల్లో సీట్లు గణనీయంగా పెరుగుతుండటంతో మిగతా బ్రాంచీల్లో సీట్లు తగ్గిపోతున్నాయి. యూనివర్సిటీలు, యూనివర్సిటీ కాన్స్టియంట్ కాలేజీలు 21 ఉండగా, వీటిల్లో 7,153 సీట్లు ఉండగా, కన్వీనర్ కోటాలో 6,603 సీట్లున్నాయి. ఇక 152 ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో 91,143 ఉండగా, కన్వీనర్ కోటాలో 63,704 సీట్లున్నాయి. త్వరలోనే మరికొన్ని కోర్సులకు అనుమతులొచ్చే అవకాశాలున్నాయని, దీంతో సీట్ల సంఖ్య పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. సివిల్, మెకానికల్, ఈఈఈ వంటి కోర్ బ్రాంచిల్లో సీట్లను తగ్గించుకుని సీఎస్ఈలో సీట్లను పెంచుకోనున్నారు. ఇక, మొదటి విడత ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌కు ఆదివారం వరకు 91,530 మంది హాజరయ్యారు. వీరిలో 25,041 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకున్నారు. వెరిఫికేషన్ గడువు 13తో ముగుస్తుంది. వెబ్ ఆప్షన్లు సోమవారం నుంచి ప్రారంభంకానుండగా, 15 వరకు ఎంచుకోవచ్చు. 19లోపు మొదటి విడత సీట్లను కేటాయిస్తారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆదివారం సికింద్రాబాద్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలోని హెల్ప్‌లైన్ సెంటర్‌ను తనిఖీ చేసి, కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులతో సంభాషించారు.

బడుల్లో బాలలకు రక్షణేది..?

- కొత్త ప్రభుత్వంలో అటకెక్కిన చైల్డ్ సేఫ్టీ గైడ్‌లైన్స్

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): పాఠశాలల్లో విద్యార్థుల రక్షణ, భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన చైల్డ్ సేఫ్టీ మార్గదర్శకాలు అటకెక్కాయి. బడుల్లో బాలలకు రక్షణ కరువైంది. అధికారులు, ప్రభుత్వం ఈ దిశగా దృష్టిసారించకపోవడంతో సర్వత్రా ఆందోళన నెలకొన్నది. రెండేండ్ల క్రితం బంజారాహిల్స్‌లోని ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ నాలుగేండ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన సంచలనం సృష్టించింది. దీంతో గత ప్రభుత్వం పాఠశాలల్లోని పిల్లల భద్రతకు, భరోసానిచ్చేందుకు పటిష్టమైన మార్గదర్శకాలను రూపొందించేందుకు అప్పట్లో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ డ్రాఫ్ట్ మార్గదర్శకాలను రూపొందించి, ప్రభుత్వ పరిశీలనకు పంపించింది. కానీ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఈ అంశంపై దృష్టిసారించకపోవడంతో విమర్శలొస్తున్నాయి.

మార్గదర్శకాల్లో కొన్ని..

- విద్యార్థులకు లైఫ్‌స్కిల్స్, సెల్ఫ్‌డిఫెన్స్ మెళకువలను నేర్పించాలి.
- ప్రైవేట్ స్కూళ్ల బస్సుల్లో ముందు, వెనుక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
- సీసీటీవీ పుటేజీ, డిజిటల్ వీడియో రికార్డులను తల్లిదండ్రులు వీక్షించే ఏర్పాటు చేయాలి.
- విద్యార్థుల రాకపోకలను ట్రాక్ చేసేందుకు స్కూల్ బస్సులను జీపీఎస్‌తో అనుసంధానించాలి.
- పాఠశాలల్లో జరిగే ఘటనలకు యాజమాన్యాలదే బాధ్యత. ఏవైనా ఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత పాఠశాల గుర్తింపును రద్దుచేయాలి.

వీసీల నియామకంలో జాప్యం సరికాదు

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్ల (వీసీ) నియామకంలో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యంతో యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు తగ్గనున్నాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారులకు మే 21న అదనపు బాధ్యతలు ఇస్తూ ఇన్‌చార్జి వీసీలుగా నియమించిందని తెలిపారు. రెండు నెలల క్రితమే వీసీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించిందని గుర్తు చేశారు. ఐఏఎస్ ఇన్‌చార్జి వీసీలకు ఇప్పటికే శాఖపరమైన బాధ్యతలు ఉండడంతో విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టలేరని పేర్కొన్నారు. సెర్చ్ కమిటీలు సమావేశమై, యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం యూనివర్సిటీల బలోపేతానికి కృషి చేయాలని మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

ఐదు నెలల చిన్నారి.. అద్భుత ప్రతిభ

- 135 ఫ్లాష్ కార్డులను గుర్తిస్తున్న ఐరా
- నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సొంతం

కథలాపూర్, జూలై 7: జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన మారిశెట్టి ఐరా (ఐదు నెలల చిన్నారి) 135 ఫ్లాష్ కార్డులను అవలీలగా గుర్తిస్తూ అద్భుత ప్రతిభను చాటుతున్నది. చిన్నారి జ్ఞాపకశక్తిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఏకంగా నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకోవడం విశేషం. సిరికొండ గ్రామానికి చెందిన మారిశెట్టి మహేందర్–మౌనిక దంపతులకు ఐదు నెలల కూతురు ఐరా ఉంది. మహేందర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. బాలికకు రెండు నెలల వయసు నుంచి తల్లిదండ్రులు వివిధ రకాల వస్తువులు, బొమ్మలు చూపించి వాటిని గుర్తుపట్టేలా అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కొన్ని నెలల తర్వాత చిన్నారి ఐరా సుమారు 135 రకాల విభిన్న ఫ్లాష్ కార్డులను గుర్తుపట్టింది. ఈ ఫ్లాష్ కార్డుల్లో జంతువులు, సంఖ్యలు, రకరకాల రంగులు, వివిధ దేశాల జెండాలు, జంతువుల బొమ్మలు ఉన్నాయి. గతంలో నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్న ఓ ఐదు నెలల చిన్నారి 120 ఫ్లాష్ కార్డులు మాత్రమే గుర్తుపట్టినట్టు సంస్థ పేర్కొంది. తాజాగా సిరికొండకు చెందిన ఐదు నెలల చిన్నారి ఐరా 135 రకాల ఫ్లాష్ కార్డులు గుర్తించడంతో తల్లిదండ్రుల్లో సంతోషం వ్యక్తమైంది. ఫ్లాష్ కార్డులు గుర్తుపడుతున్న వీడియోలు, ఫొటోలు నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థకు పంపించడంతో.. వారు ఐరాను నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపిక చేసినట్టు సంస్థ ప్రతినిధులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ప్రశంసాపత్రం, మెడల్స్‌ను పోస్టులో పంపించారు. చిన్నారి ప్రతిభను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు.

నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ పంపించిన ప్రశంసాపత్రం, మెడల్‌తో చిన్నారి ఐరా, తల్లిదండ్రులు మహేందర్–మౌనిక

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్ : 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్ : 295/- 350/-
UNANIMOUS EPIC BLOCKBUSTER



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15
మెగా 70 ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,2.30,6.15,9.20,9.30
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/సి - బాలాపూర్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిపూజ ఎ/సి - సూరారం
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
MRR సాయిరాం - పోచంపల్లి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్
వెంకటసాయి ఎ/సి - కీసర
రాఘవేంద్ర - బీబీనగర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల
సెవ్వేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ)11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)
3డి తెలుగు వెర్షన్
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
సెవ్వేషన్ సినిమాస్ - ఖైరతాబాద్ తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్
సర్తకి 70 ఎ/సి - అల్వాల్

ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి) 10.30 (హిందీ 2డి) 12.05, 7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00
ఎఎఎ - అమీర్‌పేట్ 9.45,11.30 12.05,3.00,3.20,3.35,6.30 7.10,10.15,10.40 (హిందీ 2D) 11.25, 2.55, 6.35,10.05 (తెలుగు 3D) 1.20,6.50,10.20
పివిఆర్ సినీప్లానెట్ - కొంపల్లి 10.05 10.20,12.10,12.20,3.40,4.10, 7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.50,10.40 (తెలుగు 3D) 10.25
ఆసియన్ శివగంగ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,11.15,2.00,6.00,6.15 9.00,9.15 (తెలుగు 3D) 6.15
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.05,10.20,12.10,12.10,3.40 4.10,7.00,7.15,10.20,10.30 (హిందీ 2D) 3.30,10.40 (తెలుగు 3D) 10.30,10.20PM
రాధిక - కాప్రా 10.20,12.15 12.45,3.30,3.40,7.00,7.30,10.30 (తెలుగు 3D) 3.40,7.15,10.45
జెడ్ - చందానగర్ 10.10,10.20 12.40,1.00,3.35,3.50,4.00,6.50,7.00 7.20,10.10,10.35,10.45(తెలుగు 3D) 1.10,7.35 (హిందీ 2D) 4.10,10.25
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,11.30 2.15,6.15,6.30,9.15,9.30 (తెలుగు 3D) 2.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25 10.40,1.00,1.20,1.40,3.50,4.10,4.25 7.00,7.10,7.30,10.25,10.35,10.45 (తెలుగు 3D) 12.50,7.20,10.30
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.15 10.30,12.20,12.30,12.50,3.20 3.30,7.20,7.30,10.30,10.40 (తెలుగు 3D) 12.40,3.50, 7.30,10.20 (హిందీ 2D) 6.50,10.20PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ (తెలుగు 3డి) 10.00,10.50,12.25, 4.55,7.15,7.15,10.00,10.30, 10.40 (తెలుగు 2డి) 9.00,9.00, 10.30,12.20,2.05,3.40,3.50, 7.00,10.20 (హిందీ 2డి) 10.25, 1.50,3.40,7.00,10.20PM
పివిఆర్ కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డి) 11.45,3.30,7.15, 11.00 (తెలుగు 2డి) 10.45,2.30,6.15, 10.00 (హిందీ) 4.25,10.30PM
పెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 11.45,3.30,7.15,11.00 (తెలుగు 2డి) 11.00,11.15,2.45,6.00,6.30 9.45,10.15 (హిందీ) 12.05,7.00,10.45
ఇనిఫినిటిమాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డి) 10.00,1.20,3.30,4.15, 7.15,7.25,11.10 (తెలుగు 2డి) 10.00,10.30,1.45,4.45,7.35, 10.40 (హిందీ 2డి) 12.45,11.20
వెస్ట్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి) 10.00,11.00,2.45, 3.50,6.30,7.35,10.15,11.20 (తెలుగు 2డి) 10.00,10.20,10.40, 11.15,12.50,3.00,4.35,6.45, 7.05,10.30,10.50,11.20 (హిందీ) 12.05,7.35 (తమిళ్) 3.50PM
PVR వెస్ట్ గలేరియా ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 9.40,10.00,1.10,1.20, 4.05,7.15,7.25,11.00,11.10 (తెలుగు 2డి) 9.20,10.40,1.05, 4.30,7.35,11.20(హిందీ)10.20,12.45
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ (4D)(తెలుగు) (తెలుగు 3డి) 11.25,3.10,3.40,6.55, 7.25,10.40 (తెలుగు 2డి) 9.15, 9.45,11.45,1.00,4.45,6.15 6.45,10.00,10.30,11.00 (హిందీ 2డి) 4.05,11.00PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డి) 9.35,1.20,4.15, 7.25,11.10 (తెలుగు 2డి) 10.00, 10.30,1.45,3.30,4.45,7.15, 11.00 (హిందీ 2డి) 12.45,11.20PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.35,11.45,3.35, 4.05,7.00,7.15,10.45,11.00 (తెలుగు 2డి) 10.00,1.45,10.30PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డి) 11.00,2.45,6.30,10.15 (తెలుగు 2డి) 9.20,10.15,1.05,4.30, 7.15,11.00 (హిందీ 2డి) 12.45PM
PVR ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.00,1.45,3.20,7.05, 10.50 (తెలుగు 2డి) 9.15,11.00, 1.00,4.20,7.15,10.25,11.00PM
PVR పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డి) 10.00,1.45,4.00,5.30, 9.15 (తెలుగు 2డి) 11.00, 11.45,2.45, 3.30,6.30,7.15,10.15,11.00PM
Cinepolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి)10.45,2.30,6.15, 9.15, 10.00 (తెలుగు 2డి) 11.15,11.45, 7.30,5.00,7.